www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 248 | శుక్రవారం | 07- 02 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## బాణాపురం బైపాస్ రోడ్డు పై అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి



3

## మాదాపూర్‌లో డ్రగ్స్ పట్టివేత



తొలిఅడుగు, హైదరాబాద్ : మాదాపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వ్యాపారస్తులే లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తిని ఎస్ఓటీ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 11 2

## క్రీడాకారులకు తీపి కబురు చెప్పిన ఏపీ ప్రభుత్వం

తొలిఅడుగు, అమరావతి : ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డితోపాటు శాప్ చైర్మన్ రవినాయుడు విజ్ఞప్తితో క్రీడా ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. క్రీడాకారులకు ప్రోత్సహకాలు విడుదల చేయడంపై శాప్ చైర్మన్ రవి నాయుడు గురువారం అమరావతిలో విలేకర్లతో మాట్లాడుతూ.. గత వైసీపీ పాలనలో రూ.11,68,62,288 క్రీడా ప్రోత్సాహకాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ ప్రోత్సాహకాలు అందక దాదాపు 224 మంది రాష్ట్రంలోని క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని 2

## స్థానికంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం రేవంత్ భేటీ



తొలిఅడుగు, హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించేందుకు వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీ అయ్యారు. గురువారం హైదరాబాద్‌లో ని మంత్రి 2

## బాబా సాహెబ్ ఆలోచనలే ముందుకు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : సమాజంలో కాంగ్రెస్ కులమత ద్వేశాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్రమంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయ త్నం చేస్తుందని రాజ్యసభలో ధన్యవాద తీర్మానంపై 2

## ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్



2

తొలిఅడుగు, ఛత్తీస్‌గడ్ : వరుస ఎన్‌కౌంటర్లు మావోయిస్టు పార్టీకి

# గురుకులంలో ఉరివేసుకొని విద్యార్థిని ఆత్మహత్య



- పాలమూరు జిల్లా బాలానగర్ జనరల్ బాలికల హాస్టల్‌లో ఘటన
- ఎవరూ లేని ఏడో తరగతి గదిలోకి వెళ్లి ఉరేసుకుంది
- విద్యార్థి సంఘాల ఆందోళన..
- విద్యార్థులు చనిపోతున్నా పట్టదా?: డీకే అరుణ
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

తొలిఅడుగు, మహబూబ్‌నగర్ : గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ జనరల్ గురుకులంలో గురువారం ఉదయం ఈ ఘటన జరిగింది. విద్యార్థులు ప్రార్థన కోసం సిద్ధమవుతున్న సందర్భంలో ఆరాధ్య (15) ఎవరూ లేని ఏడో తరగతి గదిలోకి వెళ్లి ఉరేసుకుంది. విద్యార్థినులు, ఉపాధ్యాయులు.. ఆమెను ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బాలిక నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని చొక్కన్నపల్లికి చెందిన కొమ్ము రమేశ్-రజిత దంపతుల కూతురు.. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. అయితే విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పాఠశాల ఎదుట ధర్నా చేపట్టాయి. కలెక్టర్ విజయేంద్ర బోయి పాఠశాలను పరిశీలించి విద్యార్థిని మృతికి గల కారణాలను పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగాన్ని కల్పిస్తామని, విద్యార్థిని 2

## తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి ప్రీ ఫైనల్స్ పరీక్షలు షురూ



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ పదో తరగతి విద్యార్థులకు మార్చి 6 నుంచి ప్రీ ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. గతంలో మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహించేవారు. కానీ ఈసారి రంజాన్ పండగ సందర్భంగా పరీక్షల సమయాల్లో మార్పు చేస్తూ ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ ప్రకటన జారీ చేసింది కూడా. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి ప్రీ ఫైనల్ 2

## తెలంగాణ ఎడ్‌సెట్ షెడ్యూల్ విడుదల



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ ఎడ్‌సెట్ షెడ్యూల్ విడుదల అయ్యింది. గురువారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఎడ్?సెట్ షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 10న ఎడ్‌సెట్ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. ఇక, మార్చి 12 నుంచి మే 13వ తేదీ వరకు అభ్యర్థుల నుంచి ఎడ్‌సెట్ దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపింది. జూన్ 1న ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. 2

## విశ్వసనీయత ఉండాలి కదా



తొలిఅడుగు, అమరావతి : ఏపీలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన కామెంట్స్ చేశారు. వైసీపీ రాజ్యసభ సభ్యులు పార్టీని వీడటం సహా.. పార్టీ నేతలు, కార్యకర్తలపై నమోదవుతున్న కేసులపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం నాడు ప్రత్యేకంగా ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడిన జగన్.. తమ పార్టీ నేతలపై చంద్రబాబు సర్కార్ తప్పుడు కేసులు పెడుతోందని 2

## విద్యార్థినిపై పైశాచికం




తొలిఅడుగు, డెస్క్ : విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే కామపిశాచుల్లా రెచ్చిపోయారు. విద్యా వనంలో ఓ విద్యార్థిని దారుణంగా చిదిమేసిందో తోడేళ్ల 2

## బీఆర్ఎస్ విమర్శలు చేయడం అనవసరం



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాలు క్రమంగా వేడెక్కుతున్నాయి. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క తాజాగా బీఆర్ఎస్ పార్టీ విమర్శలు చేయడం అనవసరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు ఆకర్షితులై, పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆమె పేర్కొన్నారు. గాంధీ 2

## ప్రైవేటు ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చలేరు



తొలిఅడుగు, హైదరాబాద్ : రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22-ఏ పరిధిలోకి రాని ప్రైవేటు ఆస్తులను నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చలేరని హైకోర్టు పేర్కొంది. అన్ని పత్రాలూ ఉన్న ప్రైవేటు ఆస్తుల

## బాబా సాహెబ్ ఆలోచనలే ముందుకు

మొదటిపేజీ తరువాయి

క్రమంలో పేర్కొన్నారు. మా విధానాలలో "నేషన్ ఫస్ట్" అనే స్ఫూర్తిని పరిగణించామని పేర్కొన్నారు. 2014 తర్వాత దేశం ఒక కొత్త నమూనాను చూసిందని చెప్పారు. కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయాలు అందరినీ మోసం చేశాయని మోదీ వ్యాఖ్యానించారు. మేము బాబా సాహెబ్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లి పేదలకు సహాయం చేశామని మోదీ అన్నారు. కాంగ్రెస్ దానిని గతంలో తీవ్రమైన సంక్షోభంగా మార్చిందని గుర్తు చేశారు. 2014లో మా ప్రభుత్వం ఈ ఆలోచనను పూర్తిగా మార్చేసింది. నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక వృద్ధికి మేము ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. ఆ క్రమంలో మొదటిసారి వ్యాపారంలోకి వస్తున్న వారికి ముద్ర పథకం ద్వారా ఎలాంటి హామీ లేకుండా రుణం ఇస్తున్నట్లు వెల్లడించారు.

# ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి

కోలుకోలేని ఎదురుదెబ్బ తగులుతోంది. తాజాగా ఛత్తీస్‌గడ్‌లోని నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలకు మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈరోజు (గురువారం) ఉదయం నుంచి మాధ్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా.. భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా భారీ ఎత్తున వరుసగా ఎన్‌కౌంటర్లు చేస్తున్నారు. గత ఐదురోజుల క్రితం బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది.

# ప్రైవేటు ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చలేరు

మొదటిపేజీ తరువాయి

రిజిస్ట్రేషన్‌ను అడ్డుకునే అధికారం ప్రభుత్వ అధికారులకు లేదని స్పష్టంచేసింది. 'వింజమూరి రాజగోపాలచారి' కేసులో సెక్షన్ 22-ఏకు సంబంధించి అనుసరించాల్సిన మార్గదర్శకాలను ఇదే హైకోర్టు విస్తృత ధర్మాసనం జారీచేసిందని గుర్తుచేసింది. ఆ సెక్షన్‌కు విరుద్ధంగా అధికారులు తమకు నచ్చినట్లుగా ప్రైవేటు ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చలేరని పేర్కొంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని బాచుపల్లిలో సర్వే నంబరు 132లో ఉన్న 1.26 ఎకరాల భూమి సేల్ డీడ్ సిద్ధం చేసుకొని ధరణి పోర్టల్‌లో స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత రిజిస్ట్రేషన్ నిలిపేయడం చెల్లదని హైకోర్టులో టి.వెంకటసుబ్బయ్య, ఎన్.ప్రశాంత్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. చట్టప్రకారం అన్ని పత్రాలు ఉంటే రిజిస్ట్రేషన్ చేయాల్సిందేనని, నాలుగు వారాల్లో ఈ ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించింది.

# విద్యార్థినిపై పైశాచికం

మొదటిపేజీ తరువాయి

మంద. మదమెక్కి ఆదమరిచి చిన్నారిపై తమ రాక్షసవాంఛను తీర్చుకుంది. తమిళనాట వెలుగు చూసిన ఈ ఘటన సభ్య సమాజం తలదించుకునేలా చేసింది. కృష్ణగిరి జిల్లాలో 13 ఏళ్ల బాలికను లైంగికంగా వేధించినందుకు ముగ్గురు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను అరెస్టు చేశారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అరుముగం, చిన్నస్వామి, ప్రకాష్‌లను పోక్సో చట్టం కింద అరెస్టు చేసి, సస్పెండ్ చేశారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# విశ్వసనీయత ఉండాలి కదా

మొదటిపేజీ తరువాయి

ఆరోపించారు. అంతేకాదు.. లిక్కర్ విషయంలో మిథున్ రెడ్డి పేరును తీసుకురావడంపైనా ఆయన తీవ్రంగా స్పందించారు. లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి ఏం సంబంధం అని ప్రశ్నించారు జగన్. మిథున్ రెడ్డి తండ్రి ఏ శాఖ మంత్రి.. ఆయనకు మద్యానికి సంబంధం ఏంటి? అని ప్రశ్నించారు మాజీ ముఖ్యమంత్రి. ఎవరో ఒకరిని ఇరికించడం, కేసు పెట్టడం ద్వారా వైసీపీని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని జగన్ ఆరోపించారు.

'ఎవరైనా డబ్బులు ఎందుకు ఇస్తారు.. మద్యం రేట్లు మేము పెంచామా.. మద్యం బేసిక్ రేట్లు పెంచి.. సరఫరా తగ్గించినందుకు నాకు లంచాలు ఇస్తారా.. రేట్లు పెంచి సరఫరా పెంచిన చంద్రబాబుకు మామూళ్లు ఇస్తారా.. నాలాగా ఎందుకు చంద్రబాబు బటన్ నొక్కలేకపోతున్నారు.. నాకు డబ్బుపై వ్యామోహం లేదు.. అందుకే డీబీటీలో రెండున్నర లక్షల కోట్లు ఇచ్చాం.' అని వైఎస్ జగన్ తాను చేసిన పనులను చెప్పుకొచ్చారు.

ఇదే సమయంలో వైసీపీని వీడుతున్న రాజ్యసభ సభ్యుల అంశాన్ని జగన్ ప్రస్తావించారు. ముఖ్యంగా.. విజయసాయి రెడ్డి అంశాన్ని పేర్కొన్నారు. 'వైసీపీ నుంచి బయటకు వెళ్లే ప్రతి రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలి. ప్రలోభాలకు లొంగో.. భయపడో లేక రాజీపడో అటు పోతే.. విశ్వసనీయత సంగతేంటి.. రాజకీయాల్లో కష్టాలు ఉంటాయి. ఐదేళ్లు కష్టపడితే మన టైమ్ వస్తుంది. విశ్వసనీయత ముఖ్యం. ఇది విజయసాయిరెడ్డికైనా మిగతా వారికైనా వర్తిస్తుంది.' అని జగన్ అన్నారు.

# టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి



మృతికి కారణమైన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నేతల ద్వారా రూ.50 వేల ఆర్థిక సహాయం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు.

– విద్యార్థులు చనిపోతున్నా పట్టదా?: డీకే అరుణ

పాఠశాలల్లో విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా అని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ సర్కారును నిలదీశారు. నిన్న షాద్‌నగర్‌లో నీరజ్, తాజాగా బాలానగర్‌లో గురుకుల పాఠశాలలో ఆరాధ్య ప్రాణం తీసుకోవడం బాధాకరమని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఘటనలపై విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మాదాపూర్‌లో మళ్లీ డ్రగ్స్ పట్టివేత

మొదటిపేజీ తరువాయి

గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని మాదాపూర్ పోలీసులకు అప్పగించారు. మరోవైపు డ్రగ్ విక్రయిస్తున్న ఒలివర్ అలియాస్ జాన్సన్‌ను అరెస్ట్ చేశామని టాస్క్ ఫోర్స్ డీసీపీ సుధీంద్ర బుధవారం హైదరాబాద్‌లో వెల్లడించిన విషయం విధితమే. హైదరాబాద్‌లో డ్రగ్స్ సరఫరా చేయడానికి డ్రగ్ పెడర్లు వచ్చినట్లు తమకు సమాచారం అందిందని చెప్పారు. ఈ నేపథ్యంలో లంగర్ హౌస్ పోలీసులతో కలిసి నార్కోటిక్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారన్నారు. దీంతో డ్రగ్స్ కేసులో ఆఫ్రికాకి చెందిన ముగ్గురు డ్రగ్స్ నిందితులను అరెస్ట్ చేశామని వివరించారు. 2009లో జాన్సన్ అలియాస్ జాన్.. బిజినెస్ వీసాపై ఇండియాకు వచ్చాడని.. అతడి వీసా గడువు 2013లో ముగిసిందని తెలిపారు. ఇండియా వచ్చిన అనంతరం అతడు డ్రగ్స్ సరఫరా చేస్తూ వస్తున్నాడని పేర్కొన్నారు. ఢిల్లీ నుండి బెంగళూరుకు బల్క్‌లో డ్రగ్స్ సప్లై చేసేవాడని చెప్పారు. నైజీరియన్స్‌తో పరిచయం చేసుకొని హైదరాబాద్, బెంగళూరుకు డ్రగ్స్ సప్లై చేస్తున్నాడని వివరించారు. వారి వద్ద నుంచి1300 గ్రాముల ఎండీఎంఏ, రూ. 1.60 కోట్లు డ్రగ్స్ సీజ్ చేశామన్నారు. అలాగే నిందితుడు ఒలివర్ అలియాస్ జాన్సన్‌ను కస్టడీలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక రోమియో అనే పాత నేరస్తుడిని సైతం అరెస్ట్ చేశామన్నారు. వీసా గడువు ముగిసిన సెల్ వేస్టార్.. హైదరాబాద్‌లోనే ఉంటున్నారని డీసీపీ సుధీంద్ర వివరించారు. ఇంకో వైపు హైదరాబాద్ మహానగరంలో డ్రగ్స్ విక్రయం చాప కింద నీరుగా విస్తరిస్తోంది. పోలీసులు సైతం ముమ్మర తనిఖీలు నిర్వహించానా.. ఈ డ్రగ్స్ విక్రయం మాత్రం ఆగడం లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సైతం డ్రగ్స్ అంశంలో కఠిన వైఖరి అవలంభిస్తోంది. కానీ డ్రగ్స్ విక్రయాలు మాత్రం ఆగడం లేదు.

# తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి ప్రీ ఫైనల్స్ పరీక్షలు షురూ

మొదటిపేజీ తరువాయి

పరీక్షలు మధ్యాహ్నం 12.15 గంటల నుంచి 3.15 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు పదో తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 12.15 గంటల లోపుపే మధ్యాహ్న భోజనం అందించాలని ఆయా పాఠశాలలకు పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

**– ఏపీలో ఫిబ్రవరి 10 నుంచి ప్రీఫైనల్ పరీక్షలు ప్రారంభం**

మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదో తరగతి ప్రీఫైనల్ పరీక్షలు ఫిబ్రవరి 10 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి 12.45 వరకు పరీక్ష ఉంటుంది. భౌతిక, రసాయన శాస్త్రాలు ఒక పేపర్‌గా, జీవశాస్త్రం మరో పేపర్‌గా 50 మార్కుల చొప్పున 100 మార్కులకు నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు జరుగుతాయి.

# స్థానికంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం రేవంత్ భేటీ

మొదటిపేజీ తరువాయి

వనరుల అభివృద్ధి కేంద్రం (ఎమ్‌సీఆర్ హెచ్.ఆర్.డీ)లో నిర్వహించిన ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వే, బడ్జెట్ అంశాలపై ప్రధానంగా చర్చించారు. అనంతరం సీఎం రేవంత్, దీపాదాస్ మున్షీ, మహేశ్‌కుమార్ గౌడ్ జిల్లాల వారీగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు సర్కారు శ్రీకారం చుట్టిన సంగతి విదితమే. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తామంటూ సీఎం రేవంత్ అసెంబ్లీలో ప్రకటించారు. కాగా తాము కోరిన పనులు కావటం లేదంటూ పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు ఇటీవల ప్రత్యేకంగా సమావేశమైనట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే సీఎం... ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

# క్రీడాకారులకు తీపి కబురు చెప్పిన ఏపీ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

క్రీడాకారులకు రూ.7,96,62,289 నగదును కూటమి ప్రభుత్వం ఈ రోజు విడుదల చేసిందన్నారు. క్రీడాకారులకు ప్రోత్సహకాలు విడుదల చేయడంతో సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేష్‌కు శాప్ చైర్మన్ రవి నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు.. ప్రోత్సహకాలు విడుదల చేయడంపై క్రీడాకారులతోపాటు క్రీడా సంఘాలు సైతం హర్షం వ్యక్తం చేశాయి. రాష్ట్రంలోని క్రీడాకారుల సమస్యలను ఇటీవల సీఎం చంద్రబాబు దృష్టికి రవి నాయుడు తీసుకు వెళ్లిన విషయం విధితమే. గత వైసీపీ ప్రభుత్వంలో క్రీడాకారులకు ఎటువంటి ప్రోత్సహాకాలు అందజేయలేదు. దీంతో వందలాది మంది క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## తెలంగాణ ఎడ్‌సెట్ షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి



ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో ఎడ్‌సెట్ పరీక్ష జరగనున్నట్లు ఉన్నత విద్యా మండలి తెలిపింది.

పీఈ సెట్ షెడ్యూల్: ఎడ్‌సెట్ షెడ్యూల్ తోపాటు పీఈ సెట్ షెడ్యూల్ కూడా విడుదల చేసింది రాష్ట్ర ఉన్నత విద్యా మండలి. మార్చి 12న నోటిఫికేషన్ జారీ చేయనుంది. మార్చి 15 నుంచి మే 24 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపింది. లేట్ ఫీజుతో మే 30 వరకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. జూన్ 11 నుంచి 14 వరకు పీఈ సెట్ పరీక్షలు జరగనున్నాయి.

## బీఆర్ఎస్ విమర్శలు చేయడం అనవసరం

మొదటిపేజీ తరువాయి

భవన్లో జరిగిన కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ "సంక్షేమ కార్యక్రమాలు, కులగణన, వర్గీకరణ వంటి అంశాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయన్నారు. ఈ కారణంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆమె తెలిపారు. దీంతోపాటు ఉచిత బస్ సేవ, రేషన్ కార్డు, కులగణన, వర్గీకరణ సహా అనేక కార్యక్రమాలు చేపట్టినందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రతి దానికి ఉల్టా ప్రచారం చేస్తోందని సీతక్క విమర్శించారు. అసలు దేశంలో ఏ రాష్ట్రం కులగణన చేయలేదన్నారు. కానీ మన రాష్ట్రంలో కులగణన చేసి, దాని ఫలితాలను ప్రజలకు చూపించాం. బీఆర్ఎస్ చేయని పనులు మేము చేసినందున, వారు మాపై విమర్శలు చేయడం అనవసరమని వ్యాఖ్యానించారు. ఇంటి ఇంటికి తిరిగి సిబ్బంది పకడ్బందీగా సర్వే చేశారు. ఈ సర్వేలో కొన్ని అంశాలు తక్కువగా ఉన్నాయని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ కామెంట్స్ చేస్తున్నాయి.

# సిద్దిపేటలో సీఎం చిత్రపటానికి పాలాబిషేకం



తొలిఅడుగు, సిద్దిపేట, ఫిబ్రవరి 06 : సిద్దిపేట నియోజకవర్గంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు యడవెల్లి వెంకట స్వామి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కుల గణన “ “ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాహసోపేతమైన నిర్ణయం స్వాగతిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాబిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు బడికిల్ రాకేష్ యాదవ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఎం.డి. అజ్మత్ ల ఆద్వర్యంలో నిర్వహించారు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024) నిర్వహించి “లికుల గణన “ మరియు “ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ” పై ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం స్వాగతిస్తూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారికి బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్ ఎస్ యు ఐ సిద్దిపేట తరఫున కృతజ్ఞతలు తెలుపుతు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మత్ అలీ, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు సాయి ప్రతాప్ , ఎన్ ఎస్ యు ఐ జిల్లా సోషల్ మీడియా చైర్మన్ ప్రవంతి, ఎన్ ఎస్ యు ఐ రూరల్ మండల అధ్యక్షులు రఘుపతి, ఎన్ ఎస్ యు ఐ నియోజక ప్రధానకార్యదర్శి సాజిద్ వివిధ కళాశాలల నాయకులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్ అందచేత



తొలిఅడుగు, సిద్దిపేట, పిబ్రవరి 06 : మండలంలోని నర్మెట గ్రామానికి చెందిన కయితీ రాజుకు రూ.28500 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రావడంతో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి గ్రామ శాఖ అధ్యక్షులు మోతెకాని కనకయ్య తో కలిసి బాధితుని చెక్కును అందజేశారు. చెక్కు మంజూరుకు కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బాధితుడు వారి బంధువులు మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు గతం కన్నా కాంగ్రెస్ ప్రభుత్వం లో సీఎం సహాయ నిధిని రేవంత్ రెడ్డి గారు పేద ప్రజలకోసం ప్రతీ నెల వేలకోట్ల రూపాయలు అందజేస్తూ ప్రజా ప్రభుత్వం అని నిరూపించుకుంటున్నారన్నారు. మండలం లో మేము కోరిన అభివృద్ధి పనులు మరియు వందల మంది సీఎం సహాయ నిదులు ఇస్తున్న ముఖ్య మంత్రికి, ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కి సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో చెలికాని యాదగిరి, జంగిటి శ్రీనివాస్, గోనెపల్లి శివ, దాసరి కిషన్, ఆవుల నాగరాజు,చేర్యాల బాలయ్య, రాములు, జైపాల్ రెడ్డి,తుపాకుల శ్రీనివాస్, మూల రాంరెడ్డి,డప్పు కనకయ్య, రాజు, కృష్ణ, లు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల భూమిని సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలి : సిపిఎం..



తొలిఅడుగు, జనగాం, ఫిబ్రవరి 06 : జనగామ:- జనగామ పట్టణంలోని హైదరాబాదు రోడ్డుకు ఏకశిలా పార్కు ఎదురుగా ఉన్న చేనేత కార్మికుల నివాస స్థలాల భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్ ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి మాట్లాడుతూ జనగామ పట్టణంలో 326/2,328,329 సర్వేనెంబర్ భూమిలో నాలుగు4-30 గుంటల విస్తీర్ణం భూమిని జనగామ పట్టణానికి చెందిన చేనేత కార్మికులు 1994 సంవత్సరంలో వారు కొనుగోలు చేసిన భూమిని ప్రభుత్వానికి అప్పగించి ప్రభుత్వం నుండి తిరిగి 132 మందికి లేఔట్ ప్రకారం ప్లాన్ వేసి 120 చదరపు గజాల స్థలం చొప్పున పట్టా సర్టిఫికెట్లు ఇవ్వటం చేయడం జరిగింది.అప్పుడు జనగామ పట్టణానికి అది దూరంగా ఉండడం కనీస సౌకర్యాలు లేకపోవడం ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం రుణ సహాయం చేయకపోవడం వల్ల పేద కార్మికులు ఇల్లు కట్టుకోలేకపోయారు. ఇది అదనగా భావించిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు పేదల దీన పరిస్థితిని ఆసరా చేసుకుని హద్దులు చెరిపివేసి ప్లాట్ల లేఅవుట్ ను కుదించి సుమారు రెండున్నర ఎకరాలలో పేదల ఇళ్ల స్థలాలను అరవై ఎనిమిది గజాల చొప్పున కుదించి మరో అనధికారిక లేఅవుట్ మ్యాప్ తయారుచేసి దానిలో నుంచి సుమారు రెండు ఎకరాల పైన భూమిని పక్కకు తీసి కబ్జా చేసి అమ్ముకున్నారు అని తెలిపారు.పేదలు చేసేది ఏమీ లేక కొందరు వారి స్థలాలు ఉంచుకున్నారని కొందరేమో అమ్ముకోవడం జరిగిందని వివరించారు. జనగామ పట్టణంలోని హైదరాబాదు రోడ్డులోని ఎన్ హెచ్ 163 నుండి పసరమడ్ల స్టేజి వరకు నిర్మాణం అవుతన్న బైపాస్ రోడ్డులో పేదల ఇండ్ల స్థలాల నుండి రోడ్డు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణం జిల్లా కలెక్టర్ గారు ఈ విషయమే విచారణ చేయించి ప్రభుత్వం వేసిన లేఔట్ మ్యాపు ప్రకారంగా నాలుగు ఎకరాల 30 గుంటల భూమికి హద్దులు నిర్ణయించి వాస్తవంగా రోడ్డులో ఏ ప్లాట్లు పోతున్నాయో వాళ్లకు డబ్బులు ఇచ్చి ప్లాట్లు పోని వారికి వారి వారి స్థలాలు 120 గజాల చొప్పున ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరుతూ ఈరోజు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మేమారాం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎండి దస్తగిరి పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం తదితరులు పాల్గొన్నారు.

# రూపాయి పతనం.. నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..

తొలిఅడుగు : డాలరుతో పోల్చుకుంటే రూపాయి జీవన కాల కనిష్టానికి పడిపోవడం, చైనా, అమెరికా వాణిజ్య యుద్ధాలు స్టాక్ మార్కెట్ మదుపర్లను ఆందోళన పెడుతున్నాయి. మరోవైపు శుక్రవారం ఆర్బీఐ ద్రవ్యపరపతి మీటింగ్ అంశాలు బయటకు రాబోతున్నాయి. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. డాలరుతో పోల్చుకుంటే రూపాయి జీవన కాల కనిష్టానికి పడిపోవడం, చైనా, అమెరికా వాణిజ్య యుద్ధాలు స్టాక్ మార్కెట్ మదుపర్లను ఆందోళన పెడుతున్నాయి. మరోవైపు శుక్రవారం ఆర్బీఐ ద్రవ్యపరపతి మీటింగ్ అంశాలు బయటకు రాబోతున్నాయి. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లలో బలమైన సంకేతాలు కనిపిస్తున్నప్పటికీ పై అంశాల కారణంగా దేశీయ సూచీలు నష్టాల్లోకి జారిపోయాయి. సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. బుధవారం ముగింపు (78, 271)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 200 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభనష్టాలతో దోబూచులాడుతోంది. ప్రస్తుతం ఉదయం 10:10 గంటల సమయంలో 151 పాయింట్ల నష్టంతో 78, 120 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది.

# బాణాపురం బైపాస్ రోడ్డు పై అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి

- 14వ రోజుకు చేరిన సిపిఎం రిలే నిరాహార దీక్షలు
- కులవిక్షత పోరాట సంఘం జనగామ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్



తొలిఅడుగు, జనగాం, ఫిబ్రవరి 06, : జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్పాస్ బ్రిడ్జిని తప్పనిసరి వెంటనే నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహ దీక్షలు సోమవారం 14 వ రోజు కులవిక్షత జనగామ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్ దండ వేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ ఉండే ప్రజలు దళితులు మైనార్టీలు మహిళలు రోజువారిగా పని చేసుకుంటూ జీవనం కొనసాగే వారు కాబట్టి వారు పనికి వెళ్తూ వస్తూ ఉన్న సమయంలో అనేకమైన ప్రమాదాలకు గురికాకుండా ఉండడం కోసం అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని వారు అన్నారు లేకపోతే వీరు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు కేవీపీఎస్ గా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు వారికి ఆటంకపరిస్తే కులక్షేత పోరాట సంఘం నుండి పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతామని వారు అన్నారు. వెంటనే ప్రభుత్వ కలెక్టర్ స్పందించి అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం కొరకు సాంక్షన్ చేయించాలని వారు అన్నారు. ప్రజల పక్షన నిలబడి అండర్ పాస్ బ్రిడ్జిని సాంక్షన్ చేయించాలని అన్నారు. ప్రజా సమస్యలు అండర్పాస్ బ్రిడ్జి నీ నిర్మించాలని వారు అన్నారు . అండర్పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే కాలనీ ప్రజలకు గ్రామాల ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగేటటువంటి ప్రమాదం ఉంది. ఇట్టి విషయం ఇప్పటికే ఉన్నత అధికారుల దృష్టికి రాజకీయ పార్టీల దృష్టికి తీసుకుపోవడం జరిగింది రేపు ఈక్కడ ఎండర్ పాస్ గురించి నిర్మాణం కోసం అన్ని పార్టీలను కలుపుకొని ఇక్కడ పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తాం ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రజల యొక్క విజ్ఞప్తి గుర్తించుకొని ప్రజల యొక్క బాధలను జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిర్మాణం చేయాలి ఏదైనా అభివృద్ధి జరిగిందని ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి తప్ప ప్రజలకు నష్టం చేసే విధంగా అభివృద్ధి కాదు అని అన్నారు ఈ రిలే నిరాహార దీక్ష తోటి ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూడిది ప్రశాంత్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు తోటి దేవతనం జిల్లా నాయకులు మబ్బు ఉప్పలయ్య ఎండి హత్య యాదగిరి లక్ష్మి.

దీక్షలు కూర్చున్నవారు

గురిజాల లక్ష్మీనరసింహారెడ్డి శాఖా కార్యదర్శులు రాగల అంజయ్య గుండె మల్లేష్ షాడో ప్రసాద్ పసులాది ఎల్లమ్మ మారబోయిన లక్ష్మి గిద్దెల స్వప్న ధరావత్ గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సోషల్ మీడియాను దుర్వినియోగం చేయకూడదు.

**– డి.సీ.పి.యు చైల్డ్ లైన్**




తొలిఅడుగు, ధర్మారం, ఫిబ్రవరి 06 : విద్యార్థులు సోషల్ మీడియాను దుర్వినియోగం చేయకుండా సక్రమ దిశలో ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ మెంబర్ ఐతగాని నిర్మల, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ ఉమాదేవి అన్నారు. గురువారం రోజున నంది మేడారం బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ పిల్లలు విద్యార్థి దశనుండే మంచి అలవాట్లు చేసుకొని జీవితంలో ఉన్నత స్థానం ఎదగాలని ఇట్టి ప్రయాణంలో పిల్లల హక్కులకు ఏవరైనా ఆటంకం కలిగిస్తే 1098 కి కాల్ చేసి మీ హక్కులను పరిరక్షించుకోవచ్చునని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో తల్లిదండ్రులు లేని పిల్లలు, చదువుకు దూరమై తీవ్ర ఇబ్బందులు పడుతున్న పిల్లలు మీ దృష్టిలోకి వస్తే తమకు తెలియజేయాలని కోరారు. బాలల హక్కుల పరిరక్షణ కొరకు తాము నిరంతరం అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.బాల్య వివాహలు, బాల కార్మికులు, బిక్షాటన చేసే పిల్లలు తమ తమ హక్కులను కోల్పోతున్నారని అలాంటి పిల్లలకు చేయూతను అందివ్వటమే తమ కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ మెంబర్ నిర్మల,చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ ఉమాదేవి, చిల్డ్రన్ టీం మెంబర్ కల్పన, బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ యుగేంద్ర లక్ష్మి మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు, భోధనా సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ యువజన విభాగం కన్వీనర్‌గా శ్రీకృష్ణ



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఫిబ్రవరి 06 : మండపేట వైఎస్సార్ సీపీ మండపేట నియోజకవర్గ యువజన విభాగం కన్వీనర్‌గా పట్టణానికి చెందిన చోడే శ్రీకృష్ణ నియమితులయ్యారు. ఈమేరకు తాడేపల్లి నుంచి పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం ప్రకటన విడుదల చేసింది. నియోజకవర్గ యువతలో మంచి పట్టున్న శ్రీకృష్ణ గతంలో విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకునిగా పార్టీకి సేవలందించారు. పార్టీ కార్యక్రమాల్లో తన అనుచరులతో కలిసి చురుగ్గా పనిచేస్తుంటారు. ఆయన సేవలకు గాను యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్‌గా పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కీలక బాధ్యతలు అప్పగించారు. తన నియామకం పట్ల జగన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు శ్రీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు.

## జొన్నాడ నెంబర్ వన్ కాలువ గండి పూడ్చివేత పనిలో నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి.



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఫిబ్రవరి : 06 కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలంలో, చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి, జనసేన పార్టీ సిద్ధాంతాలను, గౌరవ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వారి ఆశయాలను, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ ఆదేశానుసారం రైతులకు, ప్రతి ఎకరాకు నీరు అందే విధంగా చేయాలని, రైతులకు ఎక్కడ చింతలూరు కెనాల్ పరిధిలో నీటి ఎద్దడి లేకుండా కాలువలను ఆధునికరించి, చెత్త పూడికలను దగ్గరుండి రైతులకు మేలు జరిగే విధంగా ఉండేలా కృషి చేస్తున్న గారపాటి శ్రీనివాస్ చౌదరి నీటి సంఘం చింతలూరు అధ్యక్షులు వారికి పలు రైతులు అభినందనలు చేస్తున్నారు. ఆలమూరు మండలంలో జనసేన పార్టీ వైభవం బండారు శ్రీనివాస్ నాయకత్వంలో ఎంతో గొప్పగా ఉన్నదని పలువురు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి కూటమి నాయకులుగా కొత్తపేట నియోజకవర్గ%శీ% శాసనసభ్యులు శ్రీ బండారు సత్యానంద రావు వారు సహకారం మరింతగా ఉండాలని కోరుకుంటూ, మూలస్థానం అగ్రహారం పెద్ద కాలువలో, ఎస్సీ కాలనీ ఏరియాలో గత కొంతకాలంగా పెద్ద చెట్టు పడిపోయి కాలువ నీరును ఆపుతూ ఉండడం వల్ల, రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని గ్రహించి, చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి తన సొంత ఖర్చులతో, ఆ కాలవలోకి పడిపోయిన చెట్టును తొలగించడం అభినందనీయమని, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ అధ్యక్షులు బండారు శ్రీనివాస్ సహకారంతోవారి గొప్పతనం, ఉమ్మడి కూటమి నాయకత్వం ఎంత గొప్పగా ఉండదని, పలువురు రైతులు, పలువురు స్థానిక ప్రజలు అభినందనలు తెలియజేస్తూ ఉన్నారు.

## రైతుల పాలిట భగీరథుడు, గారపాటి..!



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఫిబ్రవరి 06 :జొన్నాడఆలమూరు మండలంలోని జొన్నాడ వైపు ప్రవహించే నెంబర్ వన్ కాలువ కు గండి పడితే ఆ విషయం రైతులు సహకారంతో గండి పూడ్చే పనిలో చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి నిమగ్నమయ్యారు.ఈ సందర్భంగా ఆలమూరు మండలం చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఆదేశానుసారం రైతులకు ప్రతి పొలానికి నీరు అందే విధంగా చేయాలని, రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. కూటమి నాయకులుగా కొత్తపేట నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బండారు సత్యానందరావు సహకారం మరింతగా ఉండాలని కోరుకున్నారు. రైతులు నీరు అందకపోతే సమాచారం అందించిన వెంటనే రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్న వ్యక్తి చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ అని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఇటీవల కాలంలో ఒక సమస్యను ఆయన వద్దకు తీసుకువెళ్లగా ఆయన వెంటనే ఆ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు.మూలస్థానం అగ్రహారం పెద్ద కాలువలో, ఎస్సీ కాలనీ ఏరియాలో గత కొంతకాలంగా పెద్ద చెట్టు పడిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అని గ్రహించి, తన సొంత ఖర్చులతో ఆ కాలువలోని పడిపోయిన చెట్టును తొలగించారు. కూటమి ప్రభుత్వం నాయకత్వం ఎంత గొప్పగా ఉందని, రైతులు, ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

## మొదటి ప్రాధాన్యత ఓటు వేద్దాం.. పేరాబత్తులను గెలుపిద్దాం.



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఫిబ్రవరి 06 : ఆలమూరు, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరాన్ని అఖండ మెజార్టీతో గెలుపించాలని ఆలమూరు మండల ఎన్డీఏ ఓటమి నాయకులు పిలుపునిచ్చారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరానికి మద్దతుగా మండల కేంద్రమైన ఆలమూరులో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలమూరులో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి తమ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి ఓట్లు వేసి గెలుపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వము అధికారం చేపట్టాక రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. చంద్రబాబు నాయుడు ఆహ్వానం మేరకు ఎందరో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వైపు చూస్తున్నారని, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తున్నారని అన్నారు. మేధావి వర్గమైన గ్రాడ్యుయేట్‌లు అందరూ రాజశేఖరానికి మద్దతు తెలపాలని అన్నారు. రాజశేఖరానికి ఒక్క అవకాశం ఇస్తే పట్టభద్రుల ప్రయోజనాలను కాపాడుతారన్నారు. నిరుద్యోగుల సమస్యలనూ ప్రభుత్వం దృష్టికి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఏడేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లింపులు, వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. 2023లో టీడీపీ గెలిచిన మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్నే మార్చేశాయన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఏ విధంగా అయితే కృషి చేశారో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా రెట్టింపు స్థాయిలో కృషి చేసి రాజశేఖరానికి విజయం చేకూర్చాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పసిడి డిమాండ్‌కు ధరల దెబ్బ

తొలిఅడుగు,: ముంబయి : ఈ ఏడాది బంగారానికి డిమాండ్ తగ్గొచ్చని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యుజిసి) అంచనా వేసింది. ఇందుకు అధిక బంగారం ధరలే కారణమని డబ్ల్యుజిసి ఇండియా ప్రతినిధి సచిన్ జైన్ పేర్కొన్నారు. గతేడాది బంగారం వినియోగం తొమ్మిదేళ్ల గరిష్ట స్థాయికి చేరిందన్నారు. ఈ ఏడాది 700–800 మెట్రిక్ టన్నుల పసిడికి డిమాండ్ ఉండొచ్చన్నారు. గతేడాది ఇది 802.8 టన్నులుగా చోటు చేసుకుంది. 2015 తర్వాత ఇదే అత్యధిక అమ్మకాలన్నారు. రికార్డ్ స్థాయిలో పెరుగుతున్న బంగారం ధరలు మొదట ఆభరణాల వినియోగదారులను ప్రభావితం చేస్తాయన్నారు. వరుసగా పెరుగుతున్న ధరలు డిమాండ్‌ను దెబ్బతీయనున్నాయన్నారు. దేశీయంగా బుధవారం బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల పసిడి ధర రూ.84,399కి చేరింది. 2024లోని ధరతో పోల్చితే 21 శాతం పెరిగింది. అమెరికా టారీఫ్ యుద్ధ భయాలతో 2025లో ఇప్పటివరకు 10 శాతం ఎగిశాయి. ఆభరణాలను కొనుగోలు చేసే కుటుంబాలకు ఒక నిర్ణీత బడ్జెట్ ఉంటుందని, బంగారం ధరల పెరుగుదలతో సమానంగా వారి బడ్జెట్ పెరగదని సచిన్ జైన్ తెలిపారు. దేశంలోని మొత్తం బంగారం డిమాండ్‌లో ఆభరణాల వాటా దాదాపు 70 శాతంగా కాగా.. మిగితా 30 శాతం పెట్టుబడి డిమాండ్‌గా ఉంది.

# సంపాదకీయం


సామాజిక న్యాయానికి ముందడుగు

భారత దేశం అనాదిగా నిచ్చెనమెట్ల కులవ్యవస్థలో కూరుకుపోయినది. ఇందులో షెడ్యూల్డ్ కులాలను అట్టడుగు స్థాయిలో ఉంచారు. వీరంతా వేల సంవత్సరాలనుంచి సామాజిక హక్కులు నిరాకరించబడి అస్పృశ్యత, అంటరానితనాన్ని అనుభవించారు. వీరి ఉన్నతకై డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆనాడు రాజ్యాంగంలో15 శాతం రిజర్వేషన్లు కల్పించారు. షెడ్యూల్డ్ కులాల్లో (ఎస్సి)59 ఉపకులాలు ఉన్నాయి. అయితే ఇందులో ప్రధానంగా ఉన్న కులాలు మాదిగ, మాలలు. వీరిలో జనాభాపరంగా అత్యధికంగా ఉండి వెనుకబడ్డ కులం మాదిగ వర్గం. మాదిగ కులాన్ని వివిధ రాష్ట్రాల్లో పలు రకాల పేర్లతో పిలుస్తారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మాలలతో పోలిస్తే మాదిగ జనాభా అధికం. మెజారిటీ జనాభా గల మాదిగ కులానికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లలో తగిన వాటా దక్కకపోవడమే దీనికి కారణంగా చెప్పవచ్చు. ఈ విషయాన్నీ పలు కమిషన్లు కూడా చెప్పాయి. వీరి మధ్య అసమానతల నేపథ్యంలో మాల, మాదిగల మధ్య వైరుధ్యం పెరిగింది. మంద కృష్ణ మాదిగ, కొందరు మాదిగ మేధావుల నేతృత్వంలో 1994న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడింది. దీని ఆధ్వర్యంలో ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ ఉద్యమం మొదలైంది. దీంతో అనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1996లో వర్గీకరణ అంశంపై జస్టిస్ పి.రామచంద్రరాజు కమిషన్ నియమించారు. ఈ కమిషన్ షెడ్యూల్డ్ కులాల్ని వెనకబాటుతనం ఆధారంగా ఎ, బి, సి, డిలుగా వర్గీకరణ చేయాలనీ సిఫార్సు చేసింది. ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణను విద్య, ఉద్యోగాల్లో వర్తింపచేయాలని సూచించింది. ఈ కమిషన్ నివేదిక మేరకు 2000 నుంచి అమలు పరిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సి ఉప వర్గీకరణను సుప్రీంకోర్టులో సవాల్ చేయడంతో 2004లో కొట్టివేశారు. దీంతో మాదిగ ఉప కులాలు నిరసన వ్యక్తం చేసి, వర్గీకరణ చట్టబద్ధతకై కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు.

ఈ నేపథ్యంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం 2007లో ఉషా మెహ్రా కమిషన్‌ను నియమించినది. ఈ కమిషన్ కూడా రిజర్వేషన్ల వర్గీకరణ అవసరమని నొక్కి చెప్పింది. కానీ ప్రభుత్వాలు ఓట్ల రాజకీయం కోసం ఇన్నాళ్లు దాటవేశారు. ఇటీవల స్టేట్ ఆఫ్ పంజాబ్ అండ్ అదర్స్ %జం% దేవీందర్ సింగ్ కేసులో గతంలోని తీర్పును పునః సమీక్షించి ఆగస్టు 1, 2024న ఎస్సి వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చని తీర్పునిచ్చింది. ఈ తీర్పు 20 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. సుప్రీం కోర్టు తీర్పులో ఎస్సి కులాల్లో ఎక్కువ, తక్కువలున్నాయని చెప్పింది. సామాజిక, ఆర్థిక స్థితిగతుల గణాంకాలు సేకరించి, వాటి ఆధారంగా ఉపవర్గీకరణ చేయాలనీ స్పష్టం చేసింది. వాస్తవంగా మాలలు ఎక్కువ ఆంధ్రలో ఉన్నారు. చారిత్రకంగా బ్రిటిష్ పరిపాలనలో ఉన్న ఆంధ్రలో వీరు విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచుకున్నారు. నైజాం పరిపాలనలో ఉన్న మాదిగలు మాత్రం చర్మకార వృత్తికే పరిమితమై వెనుకబడ్డారు. ఇప్పటికీ వీరు గ్రామాల్లో పారిశుద్ధ్య వృత్తిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో మాదిగలు కన్నా తక్కువ ఉన్న మాలల రిజర్వేషన్‌లలో మెజారిటీ వాటాను కోరుకోవడం ఎంత వరకు సబబు? సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సైతం అసెంబ్లీలో వర్గీకరణను అమలు చేస్తామనీ ప్రకటించారు. ఎస్సి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును అధ్యయనం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటీని నియమించింది. ఈ కమిటీ వర్గీకరణ కోసం ఏకసభ్య కమిషన్‌ను నియమించాలని సూచించడంతో ఎస్సి వర్గీకరణపై సమగ్ర అధ్యయనం కోసం హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. ఈ నివేదికను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. దీన్ని కేబినెట్ ఆమోదించడంతో అసెంబ్లీలో చర్చ జరిగింది. షమీమ్ అక్తర్ కమిషన్ నివేదిక ప్రకారం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సిలు 52.5 లక్షలు ఉన్నట్లు తెలుస్తుంది. ఇందులో మాదిగలు 33 లక్షల కాగా, మాలలు 19 లక్షలు ఉన్నట్లు తెలుస్తుంది. కానీ వీరు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో వెనుకబడ్డారు. ప్రస్తుతం ఎస్సిలోని జనాభా ప్రాతిపదికన మాదిగలకు 10%, మాలలకు 4%, మిగతా ఉప కులాలకు ఒక శాతం కేటాయించాలని మాదిగ ఉపకులాలు ప్రతిపాదించాయి. ఎస్సి వర్గీకరణ కమిషన్ ఎస్సిలను మూడు గ్రూపులుగా విభజించారు. గ్రూపు -1 లో మొత్తం కులాలు 15 వీరికి రిజర్వేషన్ 1 శాతం, గ్రూపు- 2 లో మొత్తం కులాలు 18 వీరికి రిజర్వేషన్ 9 శాతం, గ్రూపు- 3 లో మొత్తం కులాలు 26 వీరికి రిజర్వేషన్ 5 శాతం కేటాయించారు. గ్రూపు -1 లో సంచార జాతులు, గ్రూపు- 2 లో మాదిగ ఉపకులాలు, గ్రూపు- 3 లో మాల ఉపకులాలు ఉన్నట్టు కమిషన్ తెలుస్తోంది. ఆ దిశగా వర్గీకరణను అమలు చేయడం ఆహ్వానించదగ్గ విషయం. ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణతోనే దళితుల్లో సామాజిక న్యాయం సాధ్యం కాదు. దీన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలి. అన్ని రంగాలలో వీరిని ముందుకు తీసుకువెళ్లాలి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన ఎస్సి వర్గీకరణను విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయాల్లో కూడా వీరికి ప్రాధాన్యం దక్కాలి. ప్రభుత్వ పథకాలలో, కార్పొరేషన్ లోన్లలో కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. జనాభా దామాషా, వెనుకబాటు ఆధారంగా జరుగుతున్న ఈ ఎస్సి వర్గీకరణను రాజకీయాల్లో కూడా దక్కాలి.

అప్పుడే సామాజిక న్యాయం చేకూరుతుంది. ప్రైవేటీకరణ పేరుతో రిజర్వేషన్లకు రోజురోజుకు గండిపడుతుంది. ఈ క్రమంలో రిజర్వేషన్ ఈ ఉపయోగం కూడా తగ్గిపోతా వున్నది. ఈ క్రమంలో ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఎస్సిలకు రిజర్వేషన్ శాతాన్ని కూడా పెంచాలి. అప్పుడే వారి సాధికారిక చర్యలు జరుగుతాయి. మరోవైపు వర్గీకరణ పోరుతో రాష్ట్రం లో మాల, మాదిగల మధ్య విమర్శలు కూడా తీవ్ర స్థాయికి చేరాయి. దీంతో ఈ రెండు కులాల మధ్య వైషమ్యాలు మరింత పెరిగిపోయాయి. రాజకీయ చైతన్యం కలిగి, రాజకీయాల్ని ప్రభావితం చేయగలిగే స్థాయిలో ఉన్న ఈ కులాలు విమర్శలు చేసుకోవడం ప్రమాదకరం. దీంతో దళిత చైతన్యం, విముక్తి పోరాటం నీరుగారిపోతుంది. ఈ అసంఘటితత్వం వలన బహుజన రాజ్యాధికార కల నెరవేరదు.

# ఆర్చరీ నేషనల్ గేమ్స్ లో కాంస్య పతక విజేత గణేష్ మణిరత్నం కు అభినందనల వెల్లువ




తొలి అడుగు, పరవాడ, ఫిబ్రవరి 6 : ఉత్తరాఖండ్‌లో జరిగిన 38వ జాతీయ క్రీడల్లో అద్భుతమైన విజయాలు సాధించిన మన విశాఖపట్నం జిల్లా ప్రాతినిద్య పు ఆర్చర్ తిరుమూరు గణేష్ మణిరత్నం కాంపౌండ్ పురుషుల వ్యక్తిగత ఆర్చరీ ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకోని కానో స్లాలోమ్ ఉమెన్స్ (కె-1) ఈవెంట్‌లో మిక్స్‌డ్ కాంపౌండ్ ఆర్చరీ ఈవెంట్‌లో రజత పతకాన్ని కైవసం చేసుకున్నా సందర్భంగా వారి అత్యుత్తమ ప్రదర్శనకు గాను మన విశాఖపట్నం ఆటగాడు గణేష్ మణిరత్నం కు జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి. సూర్యనారాయణ రెడ్డి, సెక్రటరీ కె. నిశంత్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కోశాధికారి భాస్కర్, సంస్కృతి గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి, వైజాగ్ ప్రొఫైల్స్ అధినేత వి. కృష్ణరావు, ఆర్. కె హాస్పిటల్ అధినేత వి. కృష్ణమూర్తి, డాక్టర్ యామిని లు సామజిక మద్యమం ద్వారా అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల ను గెలిపించండి...

**- కూటమి సమావేశంలో ఎమ్మెల్యే వేగుళ్ళ...**



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఫిబ్రవరి : 06 మండపేట ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, మండపేట నియోజకవర్గం నుండే భారీ మెజారిటీ ఇచ్చే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చెయ్యాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే వేగుళ్ళ అధ్యక్షతన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంనకు అబ్జర్వర్ గా రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి రాజాన రమేష్ , ముఖ్య అతిధులుగా మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్ చార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ డా?బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి పాల్గొన్నారు. తొలుత రెడ్డి అనంతకూమారి చేతులమీదిగా ఎన్.టి.ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ శాసన మండలిలో 48 ఎమ్మెల్సీ లకు గాను కూటమి ఎమ్మెల్సీ లు 10 మంది మాత్రమే ఉన్నారని, శాసన మండలిలో కూటమి మెజారిటీ రావాలంటే వచ్చిన ప్రతీ అవకాశాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వచ్చే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు 1 వేసి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ను అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి గిఫ్ట్ గా ఇవ్వాలన్నారు. అందుకు ప్రతీ ఒక్కరూ కలసి కట్టుగా పనిచేయాలన్నారు.

ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ తనను ఏవిధంగా అయితే అత్యధిక మెజారిటీతో గెలిపించారో అదేవిధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయానికి మూడు పార్టీల నాయకులు కృషిచేయాలన్నారు. మండపేట నియోజకవర్గ పరిధిలో 7407 మంది పట్టభద్రులు ఓటు నమోదు చేసుకున్నారన్నారు. నియోజకవర్గంలో 13 బూత్‌లు ఉన్నాయన్నారు. ప్రతీ 30 మంది ఓటర్లకు ఒకరికి బాధ్యత అప్పగించారన్నారు. గత ప్రభుత్వం ఏటా జాబ్‌కార్డు విడుదల చేస్తానని, మెగా డీఎస్సీ తీస్తామని యువతను మోసం చేశారన్నారు. రాబోయే రోజుల్లో దశల వారీగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజశేఖరంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ మాట్లాడుతూ జిల్లాలోనే మండపేట నియోజకవర్గం నుండి మంచి మెజారిటీ ఇచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ను గెలిపించాలన్నారు. గత ఎన్నిక మాదిరిగానే ఈ ఎన్నికల్లో కూడా కూటమి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు కృషిచేయాలన్నారు. ప్రతీ ఓటరును పార్టీ శ్రేణులు నేరుగా కలసి ప్రచారం చెయ్యాలన్నారు. సోషల్ మీడియాను పెద్ద ఎత్తున వినియోగించుకోవాలన్నారు. అబ్జర్వర్ రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి రాజాన రమేష్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలను ఎంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా అంతే సీరియస్‌గా తీసుకుని కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి కృషికి కూటమి నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, బి.ఎల్.ఎ లు, తదితర్లు పాల్గొన్నారు.

# ముద్రగడను పరామర్శించిన మండపేట వైఎస్ఆర్ నాయకులు



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఫిబ్రవరి 06 : మండపేట మాజీ కాపు ఉద్యమ నేత , మాజీ మంత్రి, వైసీపీ నేత ముద్రగడ పద్మనాభ రెడ్డి నీ మండపేట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ ఆధ్వర్యంలో పలువురు నేతలు పరామర్శించారు. ఇటీవల ఓ యువకుడు ఉద్దేశ్య పూర్వకంగా ముద్రగడ కారు ను ట్రాక్టర్ తో డీ కొట్టి హాల్ చల్ చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో పలువురు వైసిపి నేతలు ఆయన్ను కలిసి పరామర్శిస్తున్నారు. ఇందులో భాగంగా రెడ్డి రాధాకృష్ణ ఆధ్వర్యంలో కొవ్వూరి త్రినాథ రెడ్డి, అధికారి శ్రీను, సాధనాల శివ భగవాన్ తదితరులు కిర్లంపూడి వెళ్ళి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కొద్ది సేపు నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించారు.





# గుమ్మడి ఆకులతో అద్భుతాలు..



**తొలిఅడుగు, ఆరోగ్యం :** గుమ్మడికాయ ఆకులలో ఫ్లేవనాయిడ్లు, ఫినాలిక్ సమ్మేళనాలు, బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీంతో పాటు, కాల్షియం, మాంగనీస్, విటమిన్ బి6, భాస్వరం కూడా ఉన్నాయి. ఈ పోషకాలన్నీ శారీరక, మానసిక అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. గుమ్మడికాయ ఆకులు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం. మీరు ఎప్పుడైనా గుమ్మడికాయ ఆకులను వంటలో ఉపయోగించారా..? అవును, గుమ్మడికాయ కూరలాగే, దాని ఆకులు కూడా చాలా రుచికరంగా, పోషకాలతో నిండి ఉంటాయి. ఇది ముఖ్యంగా మహిళల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. గుమ్మడికాయ ఆకులలో ఫ్లేవనాయిడ్లు, ఫినాలిక్ సమ్మేళనాలు, బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీంతో పాటు, కాల్షియం, మాంగనీస్, విటమిన్ బి6, భాస్వరం కూడా ఉన్నాయి. ఈ పోషకాలన్నీ శారీరక, మానసిక అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఈ రోజుల్లో చాలా మంది మహిళలకు ప్రీమెన్స్ట్రువల్ సిండ్రోమ్ ఒక ప్రధాన సమస్యగా మారిపోయింది. ఈ సమస్యతో బాధపడుతున్న ఆడవాళ్ల మానసిక స్థితిలో మార్పులు, తలనొప్పి, నిరాశ, చిరాకు వంటి సమస్యలతో బాధపడుతూనే ఉంటారు.. దీని నుండి ఉపశమనం పొందడానికి మహిళలు మాంగనీస్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గుమ్మడికాయ ఆకులలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఈ సమస్యలో మహిళలకు ఉపశమనం లభిస్తుంది. మహిళల్లో మలబద్ధకంతో బాధపడుతున్నవారికి గుమ్మడికాయ ఆకులు మేలు చేస్తాయి. ఫైబర్ అధికంగా ఉండే గుమ్మడికాయ ఆకులను తీసుకోవడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. గుమ్మడికాయ ఆకులలో కాల్షియం, భాస్వరం పుష్కలంగా ఉంటాయి. ఇది మీ ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. దంతాల అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కీళ్ళ, ఎముకల నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది.

# ఖాళీ కడుపుతో గుడ్లు తింటున్నారా..?



**తొలిఅడుగు, ఆరోగ్యం :** గుడ్లలో అధిక నాణ్యత గల ప్రోటీన్ ఉండటంతో పాటు, విటమిన్ ఎ, డి, ఇ, బి12, రిబోఫ్లేవిన్, ఫోలేట్, ఐరన్, సెలీనియం వంటి పోషకాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. గుడ్లు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. కానీ ఈ గుడ్లను తప్పుడు మార్గంలో తీసుకుంటే, అవి ఆరోగ్యానికి ప్రయోజనం చేకూర్చే బదులు హాని కలిగించడం ప్రారంభిస్తాయి. అవును, కొంతమంది ఉదయం పనికి చేరుకోవాలనే తొందరలో అల్పాహారంగా ఖాళీ కడుపుతో గుడ్లు తింటారు. మనలో చాలా మంది గుడ్లు ఇష్టంగా తింటుంటారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో గుడ్లు తినేవారు కూడా ఉంటారు.. గుడ్లలో ప్రొటీన్లు పుష్కలంగా ఉండటంతో ఫిట్‌నెస్ ప్రియులు దీనిని ఎక్కువ తినడానికి ఇష్టపడుతున్నారు. కొంతమంది పచ్చి గుడ్లు కూడా తింటుంటారు. మరికొందరు ఆమ్లెట్ వేసుకుని తింటారు. కానీ, ఉడికించిన గుడ్లు ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, ఖాళీ కడుపుతో గుడ్లు తినడం సురక్షితమేనా అన్న విషయాన్ని మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? మీరు కూడా అల్పాహారం కోసం ఖాళీ కడుపుతో గుడ్లు తింటున్నట్లయితే, ఈ విషయాలు తప్పక తెలుసుకోవాలంటున్నారు పోషకాహార, వైద్య ఆరోగ్య నిపుణులు. గుడ్లలో అధిక నాణ్యత గల ప్రోటీన్ ఉండటంతో పాటు, విటమిన్ ఎ, డి, ఇ, బి12, రిబోఫ్లేవిన్, ఫోలేట్, ఐరన్, సెలీనియం వంటి పోషకాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. గుడ్లు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. కానీ ఈ గుడ్లను తప్పుడు మార్గంలో తీసుకుంటే, అవి ఆరోగ్యానికి ప్రయోజనం చేకూర్చే బదులు హాని కలిగించడం ప్రారంభిస్తాయి. అవును, కొంతమంది ఉదయం పనికి చేరుకోవాలనే తొందరలో అల్పాహారంగా ఖాళీ కడుపుతో గుడ్లు తింటారు. కానీ, ఆరోగ్య ప్రయోజనాల దృష్ట్యా ఇలా చేయడం సరైనది కాదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

# ఈ విత్తనాలు మధుమేహానికి దివ్యౌషధం



**తొలిఅడుగు, ఆరోగ్యం :** జీలకర్రలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తొలగించడంలో సహాయపడుతుంది. మలబద్ధకం సమస్య నుంచి బయటపడడానికి జీలకర్ర బాగా పని చేస్తుంది. జీలకర్రను తీసుకోవడం వల్ల పేగు కండరాలు బలంగా మారతాయి. కొలెస్ట్రాల్ తగ్గించడానికి జీలకర్ర అద్భుతంగా పనిచేస్తుంది. జీలకర్రని తీసుకోవడం వ్ల ఒంట్లో ఉన్న కొలెస్ట్రాల్ కరిగి అధిక బరువు సమస్య నుంచి కూడా బయటపడడానికి అవుతుంది. బరువు తగ్గాలనుకుంటే జీలకర్రని తీసుకోవడం మంచిది. జీలకర్రను తీసుకోవడం వల్ల అధిక బరువు సమస్య నుంచి సులువుగా బయటపడొచ్చు. షుగర్ ఉన్నవారు జీలకర్రని తీసుకుంటే మంచిది. టైప్-2 డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. ఇన్సులిన్ స్థాయిలు నియంత్రిస్తాయి. రక్తంలో చక్కెర లెవెల్స్ అదుపులో ఉంచుకోవచ్చు. రోగనిరోధక శక్తిని పెంచడంలో జీలకర్ర నీరు కూడా చాలా ఉపయోగపడుతుంది. బరువు తగ్గాలనుకుంటే జీలకర్రని తీసుకోవడం మంచిది. ఒత్తిడిని తగ్గించుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. జీలకర్రను తీసుకుంటే ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు కూడా ఉండవు. జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. జీలకర్రని తీసుకుంటే మెదడు చురుకుగా పని చేయడమే కాకుండా మెదడు ఆరోగ్యం మెరుగుపడుతుంది. క్యాన్సర్ సమస్యని అడ్డుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. లివర్ క్యాన్సర్, పెద్ద ప్రేగు క్యాన్సర్ వంటి వాటి నుంచి దూరంగా ఉంచుతుంది. మంచి నిద్రని పొందాలంటే జీలకర్రను తీసుకోవాలంటున్నారు నిపుణులు. ఇందులో ఉండే మెలటోనిన్ హాయిగా నిద్ర పట్టేటట్టు చూస్తుంది. దీంతో నిద్రలేమి సమస్య నుంచి సులువుగా బయటపడవచ్చు. జీలకర్రలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగడం వల్ల అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షించుకోవచ్చు. జీలకర్ర గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఇది మీ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. జీలకర్ర నీరు కడుపుకు చాలా మంచిది. నిజానికి, జీలకర్ర నీటిని ఆమ్లత్వం, ఉబ్బరం, అజీర్ణం, కడుపు నొప్పికి దివ్యౌషధంగా పరిగణిస్తారు. జీలకర్ర నీరు జీర్ణ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. తద్వారా పేగు సమస్యలను కూడా తొలగిస్తుంది. గర్భధారణ సమయంలో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అయితే, గర్భిణీ స్త్రీలు వైద్యుడిని సంప్రదించిన తర్వాత దీనిని తీసుకోవడం మంచిది.

# కివి పండ్లను వీరు అస్సలు తినకూడదు



**తొలిఅడుగు, ఆరోగ్యం :** కివిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్లతో పాటు విటమిన్ బి6, విటమిన్ సి, ఫైబర్, కాల్షియం, పొటాషియం, కార్బోహైడ్రేట్లు, భాస్వరం, మెగ్నీషియం, రాగి, జింక్, నియాసిన్, రిబోఫ్లేవిన్, బీటా కెరోటిన్ వంటి పోషకాలు పుష్కలంగా నిండి ఉన్నాయి. ఇది మనల్ని అనేక వ్యాధుల నుండి దూరంగా ఉంచుతుంది. రుచికి పుల్లగా ఉండే కివి పండు ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. అయినప్పటికీ, దానిని అవసరమైన దానికంటే ఎక్కువగా తీసుకుంటే అది ప్రయోజనానికి బదులుగా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. ముఖ్యంగా కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడేవారు ఈ కివి పండ్లకు దూరంగా ఉంటేనే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కిడ్నీ సమస్యలు ఉన్నవారు కివి పండ్లకు దూరంగా ఉండాలి. వాస్తవానికి కివిలో పొటాషియం ఉంటుంది. ఇది మూత్రపిండాల వ్యాధులతో బాధపడే వారిపై మరింత ఎఫెక్ట్ చూపుతుంది. అందుకే.. కిడ్నీ రోగులు ఆహారంలో పొటాషియం తక్కువ మొత్తంలో తీసుకోవాలని వైద్యులు సూచిస్తుంటారు. కివి పండ్లను అతిగా తినటం వల్ల కూడా కొన్ని రకాల సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. దీంతో చర్మంపై దద్దుర్లు, వాపు, దురద, ఉబ్బసం మొదలైన అనేక రకాల అలెర్జీ సమస్యలు వస్తాయి. కొందరిలో నోటి అలెర్జీ సిండ్రోమ్ వచ్చే ప్రమాదం ఉంది. దీంతో నోరు, పెదవులు, నాలుక ఉబ్బుతాయి. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు కివి పండ్లకు దూరంగా ఉండాలి. కివిలో పొటాషియం ఉంటుంది, ఇది మూత్రపిండాల వ్యాధికి హాని కలిగిస్తుంది. కిడ్నీ రోగులు తమ ఆహారంలో తక్కువ మొత్తంలో పొటాషియం తీసుకోవాలని సూచించారు. కివి ఎక్కువగా తినడం వల్ల కూడా తీవ్రమైన ప్యాంక్రియాటైటిస్ వస్తుంది. ఈ సమస్యలో క్లోమం వాపు రావచ్చు. అలాంటి వారు తీవ్రమైన కడుపు నొప్పితో ఇబ్బంది పడాల్సి వస్తుంది. కివిలో ఉండే అధిక ఫైబర్ విరేచనాలు, కడుపు నొప్పి, వికారం, వాంతులు వంటి సమస్యలను కలిగిస్తుంది. గర్భిణీ స్త్రీలు ఒక రోజులో రెండు లేదా మూడు కివిలకు మించి తినకూడదు. కివి ఎక్కువగా తీసుకోవడం వల్ల అసిడిటీ, చర్మంపై దద్దుర్లు, గొంతు నొప్పి వచ్చే అవకాశం ఉంది. అలాగే, గ్యాస్ట్రైటిస్, జీర్ణక్రియకు సంబంధించిన ఏదైనా సమస్య ఉంటే కివి తినకూడదు. కివిలో ఉండే యాసిడ్ ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది.

# కడుపులో గ్యాస్ సమస్య ఎందుకు ఏర్పడుతుంది..?

**తొలిఅడుగు, ఆరోగ్యం :** ప్రజల చెడు ఆహారపు అలవాట్లు వారిని అనారోగ్యానికి గురి చేస్తాయి. ముఖ్యంగా తినడానికి, తాగడానికి ఇష్టపడేవారు వారి జీర్ణక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బయటి ఆహారం ఎక్కువగా తినడం వల్ల కడుపు నొప్పి, గ్యాస్, అసిడిటీ వస్తుంది. రుతువులు మారుతున్న కొద్దీ, జీర్ణక్రియ బలహీనంగా ఉన్నవారి సమస్యలు కూడా పెరుగుతాయి. ప్రజలు రోజూ అనుసరించే తప్పుడు ఆహారపు అలవాట్లే జీర్ణక్రియ బలహీనపడటానికి కారణమని రాజీవ్ దీక్షిత్ వివరించారు. భారతదేశంలో ప్రముఖ సామాజిక కార్యకర్త, ఆయుర్వేద సలహాదారు రాజీవ్ దీక్షిత్ ఆరోగ్య సమస్యలపై సలహాలు, సూచనలు అందించేవారు. ఈ కడుపు సమస్యలను ఎప్పుడూ ఎదుర్కొనే వ్యక్తులు తమ ఆహారం కడుపులో సరిగ్గా జీర్ణం కావడం లేదని అర్థం చేసుకోవాలి. ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే అది కుళ్ళిపోతుంది. ఇది బ్యాక్టీరియా ఏర్పడటానికి దారితీస్తుంది. అలాగే గ్యాస్ సమస్యలను కలిగిస్తుంది. దీని నుండి బయటపడాలంటే కొన్ని అలవాట్లు పాటించాలి. నీరు తాగడానికి సమయం: ఆహారం తిన్న వెంటనే ఎప్పుడూ నీరు తాగకండి. ఆహారం తిన్న 1 గంట తర్వాత మాత్రమే నీరు తాగాలి. ఇంత సమయం ఉండటం అవసరం.

2. ఆహారాన్ని ఎలా నమలాలి: మనం మన ఆహారాన్ని సరిగ్గా నమలాలి. మనం ఆ ఆహారాన్ని కొద్దిగా నమిలి మింగితే, అది త్వరగా జీర్ణం కాదు. అలాగే అజీర్ణ సమస్యకు కారణమవుతుంది. మీరు ప్రతి ముద్దను సరిగ్గా నమిలి తినాలి. ఆహారంతో పెరుగు లేదా మజ్జిగ: అయితే శీతాకాలంలో ఈ అలవాటు జలుబు లేదా దగ్గుకు కూడా కారణమవుతుంది. మీరు రోజూ భోజనంతో పాటు 1 గ్లాసు పలుచని మజ్జిగ తాగాలి. ఇది ప్రోబయోటిక్ పానీయం. ఇది పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## వయ్యారాలతో కుర్రాళ్లకు కిర్రెక్కిస్తున్న తెలుగమ్మాయి..



తొలిఅడుగు, సినిమా : తెలుగులో వరుస సినిమాల్లో నటించి మెప్పించింది. చిన్న చిన్న సినిమాల్లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ వయ్యారికి ఇప్పటివరకు సరైన బ్రేక్ మాత్రం రాలేదు. అలాగే పెద్ద స్టార్ హీరోల సినిమాల్లో సెకండ్ హీరోయిన్ గా కనిపించింది. అంతకు ముందు ఆ తర్వాత సినిమాతో హీరోయిన్ గా తెలుగు తెరకు పరిచయమైన ఈ అమ్మడు.. అమీ తుమీ, విస్మయం, బ్రాండ్ బాబు వంటి చిత్రాల్లో హీరోయిన్ గా నటించింది. టాలీవుడ్ ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకున్న అతి తక్కువమంది తెలుగమ్మాయిలలో ఈషా రెబ్బ ఒకరు. తెలుగమ్మాయిలకు అంతగా ఆఫర్స్ రావు అని ఇండస్ట్రీలో టాక్ ఉంది. కానీ ఈ చిన్నదానికి మాత్రం మంచి ఆఫర్స్ వచ్చాయి. తెలుగు ప్రేక్షకులకు ఈషా గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అద్భుతమైన నటనతో సినీ ప్రియులను మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో వరుస సినిమాల్లో నటించి మెప్పించింది. చిన్న చిన్న సినిమాల్లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ వయ్యారికి ఇప్పటివరకు సరైన బ్రేక్ మాత్రం రాలేదు. అలాగే పెద్ద స్టార్ హీరోల సినిమాల్లో సెకండ్ హీరోయిన్ గా కనిపించింది. అంతకు ముందు ఆ తర్వాత సినిమాతో హీరోయిన్ గా తెలుగు తెరకు పరిచయమైన ఈ అమ్మడు.. అమీ తుమీ, విస్మయం, బ్రాండ్ బాబు వంటి చిత్రాల్లో హీరోయిన్ గా నటించింది. ఆతర్వాత సెకండ్ హీరోయిన్ గా మారింది. ఎన్టీఆర్ నటించిన అరవింద సమేత వీర రాఘవ మూవీలోనూ మెరిసింది. ఈ చిత్రంలో పూజా హెగ్డే హీరోయిన్ కాగా.. సెకండ్ హీరోయిన్ గా కనిపించింది ఈషా. ఆ తర్వాత పలు చిత్రాల్లో కనిపించిన ఈ అమ్మడు.. ఓటీటీ ప్లాట్ ఫామ్స్ పై సందడి చేసింది. వెబ్ సిరీస్ చేస్తూ సినీ ప్రియులను అలరించింది. కానీ ఇప్పుడు ఆ అంతగా స్క్రీన్ మీద కనిపించడం లేదు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ చిన్నది రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా క్రేజీ ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కుర్రాళ్ళు కొంటె కామెంట్స్ చేస్తున్నారు.

## లైలాలో విశ్వక్ లేడీ వాయిస్ ఎవరిది?

తొలిఅడుగు, సినిమా : మాస్ కా దాస్ విశ్వక్ సేన్ లేటెస్ట్ మూవీ లైలా సినిమా ఫిబ్రవరి 14న రిలీజ్ అవుతుంది. షైన్ స్క్రీన్ బ్యానర్ లో సాహు గారపాటి ఈ సినిమా నిర్మించగా రాం నారాయణ ఈ మూవీని డైరెక్ట్ చేశారు. విశ్వక్ సేన్ సరసన ఆకాంక్ష సింగ్ హీరోయిన్ గా నటించగా సినిమాలో విశ్వక్ సేన్ కూడా లేడీ గెటప్ లో ఆడియన్స్ ని మెప్పించబోతున్నాడు.ఐతే ఈ సినిమాలో సోను మోడల్ గా ఒక రోల్.. లైలా పాత్రలో విశ్వక్ రెండు పాత్రలను బ్యాలెన్స్ చేసినట్టు తెలుస్తుంది. ఐతే ఈ సినిమాలో లైలా రోల్ కి విశ్వక్ సేన్ కి శ్రావణ భార్గవి వాయిస్ ఓవర్ ఇచ్చినట్టు తెలుస్తుంది. అంటే లైలా సినిమాలో విశ్వక్ సేన్ మాట్లాడే మాటలు అన్నీ శ్రావణ భార్గవి గొంతు నుంచి వచ్చినవే అని చెప్పాలి. లైలా సినిమాలో విశ్వక్ సేన్ లేడీ గెటప్ కోసం చాలా కష్టపడ్డాడు. గంటల కొద్దీ మేకప్ తో విశ్వక్ పడిన కష్టం లైలా మేకింగ్ వీడియోలో చూపించారు. సినిమా కోసం విశ్వక్ ఎంతో శ్రమపడ్డాడు. మరి అతని శ్రమకు తగిన ఫలితం ఉంటుందా లేదా అన్నది చూడాలి. విశ్వక్ సేన్ మాత్రం లైలా కచ్చితంగా ఆడియన్స్ కి మంచిట్రీట్ అందిస్తుందని అంటున్నాడు. విశ్వక్ కాన్ ఫిడెన్స్ చూస్తే సినిమా మాస్ కా దాస్ ఫ్యాన్స్ కి మంచి జోష్ ఇచ్చేలా ఉంది. మరి ఈ సినిమా ఎలా ఉంటుందో చూడాలి.




## గోపీచంద్ పవర్ కంబ్యాక్ కోసం అభిమానుల ఎదురుచూపులు



తొలిఅడుగు, సినిమా: మాచో స్టార్ గోపీచంద్ తన కెరీరులో బలమైన కంబ్యాక్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ మధ్య కాలంలో గోపీచంద్‌కు సరైన కంటెంట్ లభించకపోవడంతో అనేక సినిమాలు నిరాశపరిచాయి. దర్శకుడు శ్రీను వైట్లతో చేసిన 'విశ్వ' కూడా ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. 'భీమా' కమర్షియల్‌గా ఓకే అనిపించినప్పటికీ హిట్ ముద్ర పడలేదు. అటువంటి సినిమాలు 'రామబాణం', 'పక్కా కమర్షియల్', 'ఆరడుగుల బులెట్', 'చాణక్య', 'పంతం' వంటివి కూడా ఫలితాన్ని చూపించకపోయాయి. గోపీచంద్ తన పనిలో పూర్తి కష్టపడుతున్నప్పటికీ సరైన కథలు, స్క్రిప్ట్స్ దొరకడం లేదు. అయితే, తాజగా గోపీచంద్ మరో రెండు డెంగి డైరెక్టర్ల ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఈ ప్రాజెక్టులు పూజించబడితే, ఆయనకు సరైన కంటెంట్ లభించగలిగే అవకాశం ఉంది. మొదటి పేరు సంపత్ నంది. ఇంతకు ముందు ఆయనతో గోపీచంద్ చేసిన 'సీటిమార్' పెద్దగా ఆడలేదు. కానీ 'గౌతమ్ నందా' అనుకున్నంత విజయాన్ని సాధించలేకపోయింది. అయితే, సంపత్ మాస్ సినిమాలు, గోపీచంద్ కి సరిపోయే కథలతో ఉన్నాడని, అందుకే మూడవసారి ఈ కలయికలో పని చేయాలని నిర్ణయించుకున్నారని సమాచారం. ప్రస్తుతం సంపత్ నంది, హీరో శర్వానంద్ తో భారీ పాన్ ఇండియా చిత్రం చేస్తున్నాడు. అటువంటి సినిమా పూర్తయిన తర్వాత ఈ ప్రాజెక్టు మొదలవుతుందని అంచనా వేస్తున్నారు. రెండవ పేరు సంకల్ప్ రెడ్డి. ఆయన గతంలో 'ఘాజి' సినిమాతో మంచి పేరు సంపాదించుకున్నాడు. కానీ, 'అంతరిక్షం', 'ఐబీ 71' వంటి సినిమాలు అభిమానులను నిరాశ పరిచాయి. ఈసారి గోపీచంద్ కోసం సంకల్ప్ రెడ్డి పవర్ ఫుల్ బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడిక్ కంటెంట్ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇదే ఇప్పుడు మొదలు కావొచ్చని అంటున్నారు.

## కొత్త బిజినెస్ మొదలుపెట్టిన 'కంగనా'



తొలిఅడుగు, సినిమా : లేడీ ఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్న కంగనా రనౌత్ తాజాగా బిజినెస్ రంగంలోకి దిగింది. నటనలో తన ప్రత్యేకతను నిరూపించుకున్న ఈ స్టార్ హీరోయిన్, ఇప్పుడు బిజినెస్ రంగంలో రాణించేందుకు సిద్ధమైంది. ఎప్పుడూ కాంట్రవర్సీలతో వార్తల్లో నిలిచే కంగనా.. తన వ్యాపార ప్రాజెక్ట్ గురించి సోషల్ మీడియాలో ప్రకటించారు. ఇటీవల ఆమె నటించిన ఎమర్జెన్సీ సినిమా ఆశించిన విజయం సాధించలేకపోవడంతో.. ఇప్పుడు తన రూట్ ను మార్చుకుంది. ఇందిరా గాంధీ జీవితం ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రానికి ఆమె దర్శకత్వం వహించడం విశేషం. అయితే చిత్రం విడుదలకు ముందే అనేక వివాదాలు ఎదుర్కొనడంతో పాటు, విడుదలైన తర్వాత మిశ్రమ స్పందన రావడంతో కంగనా సినిమాలు వదిలేసి వ్యాపారంలో రాణించాలని ఫిక్స్ అయినట్లు తెలుస్తుంది. ఫిబ్రవరి 14న కంగనా తన కొత్త ఫుడ్ కేఫ్‌ను ప్రారభించబోతుంది. 'ది మౌంటైన్ స్టోరీ' పేరుతో హిమాలయాల్లో ఈ కేఫ్‌ను ఏర్పాటు చేసింది. హిమాచల్ ప్రదేశ్ సాంప్రదాయ వంటకాలను ఆధునిక అభిరుచులకు అనుగుణంగా అందించడమే దీని ముఖ్య ఉద్దేశ్యమని కంగనా తెలిపారు. ఈ కేఫ్ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ, తన చిన్ననాటి కల నిజమైందని ఆమె పేర్కొన్నారు. "నా చిన్ననాటి కల ఇప్పుడు సాకారం అయింది. హిమాలయాల ఒడిలో చిన్న కేఫ్ ప్రారంభించాలన్న నా కల నెరవేరింది" అంటూ కంగనా భావోద్వేగంగా స్పందించారు. ఇప్పటి వరకు పలువురు సినీ తారలు ఫుడ్ బిజినెస్‌లో అదృష్టాన్ని పరీక్షించుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ జాబితాలో కంగనా కూడా చేరారు. మరి కంగనా రనౌత్ నటన, రాజకీయాల తర్వాత వ్యాపార రంగంలోనూ తనదైన ముద్ర వేస్తారో లేదో చూడాలి.

# ర్యాంకింగ్స్‌లో అభిషేక్, వరుణ్ హవా





తొలిఅడుగు, : అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) బుధవారం తాజాగా ప్రకటించిన ఐసిసి ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు సత్తా చాటారు. పురుషుల టి20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా యువ సంచలనం అభిషేక్ శర్మ ఏకంగా రెండో ర్యాంక్‌ను దక్కించుకున్నాడు. ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో అభిషేక్ అద్భుతంగా రాణించాడు. దీంతో తాజా ర్యాంకింగ్స్‌లో ఏకంగా 38 స్థానాలు ఎగబాకి రెండో ర్యాంక్‌ను దూసుకెళ్లాడు. ప్రస్తుతం అభిషేక్ 829 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. ఇక అభిషేక్ సన్‌రైజర్స్ సహచరుడు, ఆస్ట్రేలియా స్టార్ ట్రావిస్ హెడ్ అగ్రస్థానాన్ని కాపాడుకున్నాడు. హెడ్ 855 రేటింగ్ పాయింట్లతో టాప్ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు.

ఇక భారత యువ ఆటగాడు, హైదరాబాదీ స్టార్ తిలక్‌వర్మ మూడో ర్యాంక్‌ను నిలబెట్టుకున్నాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో తిలక్ వర్మ అత్యంత నిలకడైన బ్యాటింగ్‌ను కనబరిచిన సంగతి తెలిసిందే. ఇంగ్లండ్ ఆటగాడు ఫిల్ సాల్ట్ నాలుగో, టీమిండియా టి20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఐదో ర్యాంక్‌ను దక్కించుకున్నారు. బౌలింగ్ విభాగంలో భారత స్టార్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి మూడో ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో వరుణ్ ఆకాశమే హద్దుగా చెలరేగి పోయాడు. పలు మ్యాచుల్లో భారత్‌కు ఒంటిచేత్తో విజయం సాధించి పెట్టాడు. అంతేగాక ప్రతిష్ఠాత్మకమైన ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్ అవార్డును సయితం దక్కించుకున్నాడు. తాజాగా ఐసిసి బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో మూడో ర్యాంక్‌ను దక్కించుకుని సత్తా చాటాడు. ఇంతకుముందు వరుణ్ ఆరో ర్యాంక్‌లో కొనసాగాడు. విండీస్ బౌలర్ అకీల్ హుస్సేన్ (707) పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఆదిల్ రషీద్ (ఇంగ్లండ్) రెండో ర్యాంక్‌లో నిలిచాడు. భారత బౌలర్ రవి బిష్ణోయ్ నాలుగు ర్యాంక్‌లు మెరుగుపరుచుకుని ఆరో స్థానాన్ని దక్కించుకున్నాడు. ఇక టెస్టు బౌలింగ్ విభాగంలో భారత స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా టాప్ ర్యాంక్‌ను కాపాడుకున్నాడు.

# టెన్నిస్‌కు హలెప్ గుడ్‌బై



తొలిఅడుగు, : రొమేనియాకు చెందిన మాజీ టాప్‌సీడ్ టెన్నిస్ క్రీడాకారిణి సిమోనా హలెప్ సంచలన నిర్ణయం తీసుకుంది. 33ఏళ్ల హలెప్ అంతర్జాతీయ టెన్నిస్‌కు గుడ్‌బై చెబుతున్నట్లు తాజాగా వెల్లడించింది. డోపింగ్ కారణంగా సస్పెన్షన్ ముగియడంతో తిరిగి టెన్నిస్‌లో పునరాగమనం చేసినా ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. తాజాగా జరిగిన ట్రాన్సిల్వేనియా ఓపెన్‌లో లూసియా బ్రోంజెట్టి చేతిలో 1-6, 1-6తో వరుససెట్లలో ఓటమిపాలైంది. ఆ ఓటమి అనంతరం ప్రేక్షకులనుద్దేశించిన మాట్లాడుతూ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెల్లడించింది. 'తాను మునుపటిలా ఆడలేకపోతున్నానని, శరీరం కూడా సహకరించడం లేదని, టెన్నిస్‌కు గుడ్ బై చెప్పడమే సరైన నిర్ణయం' అని వెల్లడించింది. 2017లో డబ్ల్యుటిఎ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన హలెప్ ప్రస్తుతం 870వ ర్యాంక్‌లో ఉంది. తాజా టోర్నీలో వైల్డ్‌కార్డ్ ద్వారా రీ ఎంట్రి చేసినా ప్రయోజనం లేకపోయింది. 2019లో సెరెనా విలియమ్స్‌ను ఓడించి, 2018లో ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో స్లోన్ స్టీఫెన్స్‌ను ఓడించి విజేతగాగా నిలిచింది. 2018 ఆస్ట్రేలియన్ ఓపెన్, 2014, 2017లో ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల రన్నరప్‌గా నిలిచింది.

# ఆసీస్‌కు భారీ షాక్..
# రిటైర్మెంట్ ప్రకటించిన స్టార్ ఆటగాడు!



తొలిఅడుగు, : ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీని పాకిస్థాన్ ఆతిథ్యమిస్తోన్న 'హైబ్రిడ్ మోడల్'లో ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లు పాకిస్థాన్‌లోని మూడు నగరాలు (కరాచీ, రావల్పిండి, లాహోర్) మరియు దుబాయ్‌లో జరుగుతాయి. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆస్ట్రేలియా జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆసీస్ ఆల్‌రౌండర్ మార్కస్ స్టోయినిస్ తక్షణమే అమల్లోకి వచ్చే విధంగా వన్డే క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. స్టోయినిస్ కూడా ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో సభ్యుడు, కాబట్టి అతని రిటైర్మెంట్ అందర్నీ షాక్‌కు గురిచేస్తోంది. ఈ నిర్ణయంతో ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా స్టోయినిస్ ఆడే అవకాశం లేదు. అయితే స్టోయినిస్ టీ20లో ఆస్ట్రేలియాకు ప్రాతినిధ్యం వహించడం ఆస్ట్రేలియాకు మంచి విషయం. స్టోయినిస్ మాట్లాడుతూ.. ఆస్ట్రేలియా తరపున వన్డే క్రికెట్ ఆడటం ఒక అద్భుతమైన ప్రయాణం. ఈ కాలంలో ఫీల్డ్‌లో గడిపిన ప్రతి క్షణానికి నేను కృతజ్ఞుడను. నా దేశానికి ప్రాతినిధ్యం వహించడం నేను ఎప్పటికీ గౌరవిస్తాను. ఇది అంత తేలికైన నిర్ణయం కాదు. కానీ %ాణ×%లకు దూరంగా ఉండి.. నా కెరీర్‌లోని తదుపరి అధ్యాయంపై పూర్తిగా దృష్టి పెట్టడానికి ఇదే సరైన సమయం అని నేను నమ్ముతున్నాను. కోచ్ (ఆస్ట్రేలియా జట్టు కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్)తో నాకు చాలా మంచి సంబంధం ఉంది. అతని మద్దతును నేను చాలా అభినందిస్తున్నాను. పాకిస్థాన్‌లోని ఆటగాళ్లను ప్రోత్సహిస్తాను అని ప్రకటించాడు. 35 ఏళ్ల మార్కస్ స్టోయినిస్ ఆస్ట్రేలియా తరఫున 71 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. ఈ కాలంలో అతను 93.96 స్ట్రైక్ రేట్, 26.69 సగటుతో 1495 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 6 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఈ సమయంలో స్టోయినిస్ 43.12 సగటుతో 48 వికెట్లు కూడా తీశాడు. 2023లో భారత్‌ను ఓడించి వన్డే ప్రపంచకప్‌ను గెలుచుకున్న జట్టులో స్టోయినిస్ కూడా సభ్యుడు.

# ఛాంపియన్స్ ట్రోఫీకి సన్నాహకంగా..



తొలిఅడుగు, : నాగ్‌పూర్: భారత్ ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు గురువారం తెరలేవనుంది. త్వరలో జరిగే ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి సన్నాహకంగా ఈ సిరీస్‌ను అభివర్ణిస్తున్నారు. ఇటు భారత్ అటు ఇంగ్లండ్‌కు ఇది కీలకంగా మారింది. రానున్న మెగా టోర్నీకి ముందు లోపాలను సరిదిద్దుకునేందుకు దీన్ని ఉపయోగించుకోవాలనే పట్టుదలతో ఇరు జట్లు ఉన్నాయి. ఇటీవల ముగిసిన ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో టీమిండియా 41తో సొంతం చేసుకుంది. అయితే ఇందులో ఆడిన చాలా మంది ఆటగాళ్లు వన్డే టీమ్‌లో లేరు. దీనికి భిన్నంగా ఇంగ్లండ్ టీమ్‌లో టి సిరీస్ ఆడిన ఆటగాళ్లు చాలా మంది ఉన్నారు. మాజీ కెప్టెన్ జో రూట్ 15 నెలల సుదీర్ఘ విరామం తర్వాత తొలిసారి వన్డేల్లో ఆడనున్నాడు. కీలక ఆటగాడు జో రూట్ చేరికతో ఇంగ్లండ్ మరింత బలోపేతంగా మారింది. భారత్‌కు కూడా సిరీస్ సవాల్‌గా మారింది. కొంతకాలంగా భారత సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్ తదితరులు వరుస వైఫల్యాలు చవిచూస్తున్నారు. ఇటీవల వీరు రంజీ ట్రోఫీలో ఆడినా పెద్దగా ప్రభావం చూపలేక పోయారు. ఇలాంటి స్థితిలో వీరు వన్డేల్లో ఎలా ఆడతారనేది ఆసక్తిగా మారింది. ఇరు జట్లలోనూ ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉండడంతో సిరీస్‌లో హోరాహోరీ ఖాయమనే చెప్పాలి. ఇటీవల కాలంలో వరుస వైఫల్యాలు చవిచూస్తున్న కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ సారథి విరాట్ కోహ్లిలకు సిరీస్ పరీగా తయారైంది. రానున్న ఛాంపియన్స్ ట్రోఫీ నేపథ్యంలో వీరిద్దరూ ఫామ్‌ను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉంది. వీరు గాడిలో పడితేనే మెగా టోర్నమెంట్‌లో భారత్‌కు గెలుపు అవకాశాలు అధికంగా ఉంటాయి. రోహిత్ కూడా సత్తా చాటాలనే పట్టుదలతో ఉన్నాడు. కోహ్లి కూడా మెరుపులు మెరిపించేందుకు సిద్ధమయ్యాడు. వన్డేల్లో అసాధారణ రికార్డులు కలిగిన వీరిద్దరూ తమ మార్క్ బ్యాటింగ్‌తో చెలరేగితే టీమిండియా బ్యాటింగ్ సమస్య చాలా వరకు తీరిపోతోంది. ఇక యువ సంచలనం యశస్వి జైస్వాల్ కూడా తన మార్క్‌తో బ్యాటింగ్‌ను కనబరచాలనే పట్టుదలతో ఉన్నాడు. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే సత్తా కలిగిన యశస్వి జట్టుకు కీలకంగా మారాడు. మరోవైపు వైస్ కెప్టెన్‌గా ప్రమోషన్ పొందిన శుభ్‌మన్ గిల్‌పై కూడా జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. గిల్ కూడా బ్యాట్‌ను ఝులిపించాల్సి ఉంది. గిల్ ఇటీవల కాలంలో ఆశించిన స్థాయిలో రాణించలేక పోతున్నాడు. కానీ అతనిపై జట్టు భారీ ఆశలతో ఉంది. శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్, హార్దిక్ పాండ్య, కెఎల్ రాహుల్ తదితరులతో భారత బ్యాటింగ్ చాలా బలంగా ఉంది. అంతేగాక జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమి, హర్షిత్ రాణా, జడేజా, కుల్దీప్ యాదవ్, అక్షర్, సుందర్, వరుణ్ చక్రవర్తి వంటి మ్యాచ్ విన్నర్ బౌలర్లు కూడా జట్టులో ఉన్నారు. ఇటీవల ముగిసిన టి20 సిరీస్‌లో వరుణ్ చక్రవర్తి అసాధారణ బౌలింగ్‌తో అలరించిన సంగతి తెలిసిందే. దీంతో అతనికి అనూహ్యంగా వన్డే జట్టులోనూ చోటు దక్కింది.

# అభిషేక్ కెరీర్ బెస్ట్ ర్యాంక్ ఐసిసి టి20 ర్యాంకింగ్స్

తొలిఅడుగు, : అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించిన తాజా టి20 ర్యాంకింగ్స్‌లో భారత యువ బ్యాటర్ అభిషేక్ శర్మ కెరీర్‌లో తొలిసారిగా అత్యుత్తమ స్థానానికి ఎగబాకాడు. ఇంగ్లండ్‌తో జరిగిన ఐదో టి20లో అభిషేక్ శర్మ సెంచరీ, రెండో టి20లో తిలక్ వర్మ అర్ధసెంచరీలతో రాణించారు. దాంతో అభిషేక్ శర్మ ఐసిసి ర్యాంకింగ్స్‌లో ఒకేసారి 38 స్థానాలు ఎగబాకి.. రెండో స్థానానికి చేరుకున్నాడు. అప్పటి వరకు ఆ స్థానంలో ఉన్న టీమిండియా బ్యాటర్ తిలక్ వర్మ మూడో స్థానానికి చేరుకున్నాడు. ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. 855 రేటింగ్ పాయింట్లతో టీ20 నెంబర్ బ్యాటర్‌గా ట్రావిస్ హెడ్ కొనసాగుతుండగా.. అభిషేక్ శర్మ 829 పాయింట్లతో రెండోస్థానం, తిలక్ వర్మ 803 రేటింగ్ పాయింట్లతో మూడోస్థానం, ఫిల్ సాల్ట్ 798 రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నాడు. టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 738 రేటింగ్ పాయింట్లతో ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక టి20 బౌలర్ల ర్యాంకింగ్‌లో వరుణ్ చక్రవర్తి తన ర్యాంకును మెరుగుపరుచుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన వరుణ్.. మూడు స్థానాలు ఎగబాకి కెరీర్ అత్యుత్తమ 705 పాయింట్లతో రెండోస్థానంలో ఉన్నాడు.

